కుక్కల దాడిలో దుప్పి మత్యువాత

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని జగన్నాథ పురంలో గురువారం కుక్కల దాడిలో దుప్పి మృత్యువాత పడింది. అడవి నుంచి జనసంచారంలోనికి తప్పిపోయి వచ్చినద ఉప్పిని వీధి కుక్కలు చుట్టిముట్టాయి. దానిపై దాడి చేయడంతో దుప్పి మృత్యువాత పడింది. స్థానికులు సంబంధిత అటవి శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.

భవిష్యత్తు ప్రశ్నార్థకం

- 4 నెలలకు ఆయాలకు వేతనాలు నిల్
- ఉద్యోగ భద్రతపైనా స్పష్టత కరువు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

మున్సిపల్ స్కూల్స్ ఆయాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం క్షేత్రస్థాయి కార్మికుల ఉపాధిపై ప్రభావం చూపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం నూతన విద్యా విధానాలు అమలు చేస్తున్న విషయం విదితమే. దీనిలో భాగంగా మున్సిపల్ పాఠశాలలను విద్యాశాఖలో ఏప్రిల్‌లో విలీనం చేసింది. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరాలు చెప్పినప్పటికీ విద్యా వ్యవస్థను ఒకే గొడుగు కిందకు తీసుకొస్తున్నామంటూ సమాధానం ఇచ్చింది. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బందిని సర్దుబాటు చేసే ప్రభుత్వం చేతులు దులుపుకుంది. మున్సిపల్ స్కూల్స్‌లో దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న ఆయాల (కంటింజెంట్ కార్మికులు)ను విస్మరించింది. దీంతో గత నాలుగు నెలలుగా వేతనాలు విడుదల కావటంలేదు. దీంతో ఆయాల పరిస్థితి దయనీయంగా మారింది.

శాఖల మధ్య సమన్వయ లోపం

ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగా ఆయాల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రాజమహేంద్రవరంలో 64 మంది, కొవ్వూరులో ఐదుగురు, నిడదవోలు మున్సిపాల్ స్కూల్స్‌లో మరో ఐదుగురు మొత్తం 74మంది ఆయాలు పనిచేస్తున్నారు. అత్యధిక మంది నాలుగు దశాబ్దాలుగా విధులు నిర్వర్తిస్తున్న వారున్నారు. ప్రభుత్వం వీరికి రూ.4వేలు మాత్రమే వేతనం చెల్లిస్తోంది. ఉపాధ్యాయపై ఆధారపడి వారు ఉపాధి పొందుతున్నారు. మే నుంచి కార్మికులకు వేతనాలు విడుదల చేయట్లేదు. దీంతో జిల్లా విద్యాశాఖ కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్య ఉండటం ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం చెప్పాలంటూ కార్మికులు ఆందోళనలు చేపట్టారు.

పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర

మున్సిపల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఆయాలు అత్యధిక మంది దళితులు, గిరిజనులు, వెనకబడిన తరగతులకు చెందిన వారున్నారు. దశాబ్దాల కాలంగా పారిశుధ్య నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో చిన్నపిల్లల అవసరాలను తీరుస్తూ పర్యవేక్షిస్తున్నారు. తరగతి గదులను శుభ్రం చేయటం, మొక్కల సంరక్షణ తదితర విధులు నిర్వర్తిస్తున్నారు. 1985లో నెలకు రూ.5లకు విధుల్లోకి చేరి ఇప్పటికీ పనిచేస్తున్నావారున్నారు. అటువంటి వారిని ప్రభుత్వం విస్మరించడం పలు విమర్శలకు దారి తీస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రభుత్వ పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు, ఆయాల నియామకం కూడా చేపట్టడం ఉద్యోగ భద్రతపై నీలి నీడలు కమ్ముతున్నాయి.

పాఠశాలను శుభ్రం చేస్తున్న ఆయా

ఉద్యోగ భద్రత కల్పించాలి

జిల్లాలో 74 మంది ఆయాల భవిష్యత్తు ప్రశ్నార్థకం మారింది. ప్రభుత్వం తక్షణమే ఉద్యోగ భద్రత కల్పించేలా నిర్ణయం తీసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి. కార్మికులు ఫుల్ టైం పనిచేస్తున్నా పార్ట్‌టైం కార్మికులుగానే వేతనాలు చెల్లించారు. కంటింజెంట్ కార్మికులు (ఆయా)లను ఫుల్ టైం కార్మికులుగా గుర్తించాలి. కనీస వేతనం రూ.12,000 చొప్పున వేతనాలు చెల్లించాలి.

- వై ఝాన్సీ,జిల్లా అధక్షులు మున్సిపల్ స్కూల్ ఆయాల సంఘం

ఆర్థిక ఇబ్బందులతో సతమతం

30 ఏళ్లగా స్కూల్ ఆయాగా పనిచేస్తున్నాను. అద్దె ఇంటిలో జీవిస్తున్నాను. నాలుగు నెలలుగా వేతనాలు రాకపోవటంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాను. భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలున్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వేతనాలు విడుదల చేయకపోవటంతో నేను కూడా వారిపై ఆధారపడాల్సి వస్తుంది. ప్రభుత్వం తక్షణమే బకాయిలు వేతనాలు చెల్లించాలి.

- గురుబిల్లి రమణ మున్సిపల్ స్కూల్ ఆయా సీతం పేట

40 ఏళ్లుగా పనిచేస్తున్నా...

40 సంవత్సరాలుగా ఆయాగా పనిచేస్తున్నాను. తొలి నెలలో రూ.5 వేతనం ఇచ్చారు. ఎప్పటికైనా పర్మినెంట్ చేస్తారని ఆశపడ్డాను. పర్మినెంట్ చేయలేదు. ఇప్పుడు అసలు వేతనమే ఇవ్వటంలేదు. ఇలాగైతే ఎలా బతకాలి. ప్రభుత్వం మాకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ భద్రత కల్పించి భరోసా ఇవ్వాలి.

- గండి సోమాలమ్మ మేదరపేట మున్సిపల్ స్కూల్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ దినేష్‌కుమార్

పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఓటర్ల జాబితాను పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా తయారు చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్ అధికారులకు సూచించారు. గురువారం ఆనం కళాకేంద్రంలో ఓటర్ల సవరణకు సంబంధించిన మొబైల్ యాప్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని జెసి తేజ్‌భరత్‌తో కలిసి ఆయన నిర్వహించారు. ఓటర్ల నమోదు, బదిలీ, తొలగింపుపై బిఎల్‌ఒలకు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు చాలా కీలకమైనదని, ఎన్నికలకు ప్రధాన పునాది ఓటర్ల జాబితాయేనని అన్నారు. ఇటువంటి జబితాలను అత్యంత నిబద్ధతతో తయారు చేయాలన్నారు. నూతనంగా నమోదు చేసుకుంటున్న వారిలో 25 ఏళ్లు దాటిన వారు ఉంటే వారి పూర్తి వివరాలు సేకరించాలన్నారు. ఓటును జాబితా నుంచి తొలగిస్తే నోటీసు ఇవ్వాలన్నారు. ఓటరు లేకపోతే నోటీసును గోడకు అంటించాలన్నారు. ఒకే డోరు నెంబర్‌పై ఉన్న ఓట్లను ప్రత్యేకంగా తనిఖీ చేయాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలనానారు. సూపర్‌వైజర్లు, సహాయ ఎలక్ట్రోరల్ నమోదు అధికారులు ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన బూత్ లెవెల్ ఆఫీసర్ల పనితీరును పరిశీలించి దిశానిర్దేశం చేయాలనానారు. పొరపాట్లు జరిగితే బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. జెసి తేజ్‌భరత్ మాట్లాడుతూ ఓటరు సవరణ కార్యక్రమాన్ని విమర్శలకు అతీతంగా జాగరూకతతో పూర్తి చేయాలని అన్నారు. మొబైల్ యాప్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆర్‌డిఒ మల్లిబాబు, అదనపు కమిషనర్ పి.ఎం.సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, మొబైల్ యాప్ టెక్నికల్ ఆఫీసర్ మల్లికార్జున్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు, బిఎల్‌ఒలు హాజరయ్యారు.

పలుచోట్ల 'నా భూమి- నా దేశం'

ప్రజాశక్తి- గోకవరం

మండలంలోని కామరాజుపేట గ్రామపంచాయతీలో నా భూమి -నా దేశం కార్యక్రమం సర్పంచ్ అడపా వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపిపి సుంకర శ్రీవల్లి, డ్వామా పీడీ జగదాంబ పాల్గొన్నారు. నాభూమి నాదేశం శిలాఫలకమను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆవరణలో కొబ్బరి మొక్కలు నాటారు. అలాగే గంగంపాలెం, గుమ్మలదొడ్డి గ్రామాల్లోనూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులు సుంకర వీరబాబు, ఎంపిటిసి సభ్యులు రామకృష్ణ, రాంప్రసాద్ ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఇఒపిఆర్‌డి ఎం.రాజేశ్వరరావు, ఎంపిఒ పిఎస్.అప్పలరాజు, సచివాలయం, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

దేవరపల్లి మండలం దుద్దుకూరు, రామన్నపాలెంలో నా భూమి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడిఒ డిబిఆర్.కృష్ణంరాజు, కార్యదర్శి రవికిషోర్, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు, గ్రామ సచివాలయ సెక్రటరీలు, ఉపాధి సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నిర్దిష్టమైన ప్రణాళికతో ఓటర్ల సర్వే : కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఇంటింటి ఓటర్ల సర్వే ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు రానున్న 11 రోజులు నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో పూర్తి చేస్తామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం వెలగపూడి నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ముఖేష్‌కుమార్‌మీనా ఎస్ఎస్ఆర్ - డోర్ టూ డోర్ ఓటర్ల గుర్తింపు ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ విసి హాల్ నుంచి కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్‌భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డిఆర్‌ఒ జి.నరసింహులు, ఇఆర్‌ఒలు ఎబివిఎస్‌బి.శ్రీనివాస్, టిఇఎం.రాజు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు నమోదు ప్రక్రియను అనుసరించి 0.5 వెర్షన్ మేరకు డేటా ఎంట్రీ, అప్‌లోడ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో 5,92,415 ఇళ్లకు 2,96,407 ఇళ్లలో ఇంటింటా సర్వేను పూర్తి చేశామన్నారు. 6,034 కొత్త ఓటర్లను గుర్తించామన్నారు. వారి నుంచి ఫారం 6లను 5,832 స్వీకరించామనానరు. అవి ఆన్‌లైన్‌లో లేకుంటే ఫారం-8 ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డెత్, షిఫ్టింగ్, 100 ప్లస్ ఓటర్ల వివరాలు, డూప్లికేట్ ఓటర్లను కూడా ఇంటింటి సర్వే ద్వారా గుర్తిస్తున్నామన్నారు. ఒకే డోర్ నంబర్‌లో 10కి మించి ఉన్న ఓటర్లకు సంబందించి 82,938 కి చెందిన దాదాపు పూర్తి గుర్తింపు చేసి, ఫారం-8లో వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

జీతాలు లేకుండా ఎలా బతకాలి ?

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులోవ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నాలుగు నెలలుగా జీతాలు లేకుండా ఎలా బతకాలలి అని, స్కూల్ ఆయాల సమస్యలను మున్సిపల్, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవట్లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ అన్నారు. డిఇఒ కార్యాలయం వద్ద ఆయాలు చేపట్టిన నిరసన గురువారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏప్రిల్ నుంచి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని నినదించారు. ఈ సందర్భంగా ఆయాలను ఉద్దేశించి రాజులోవ మాట్లాడారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ స్కూల్స్‌ను ప్రభుత్వం విద్యాశాఖకు బదిలీ చేసిందన్నారు. అయితే అందులో పని చేసే పార్ట్ టైం కంటింజెంట్ వర్కర్లు (అయాలు) విషయంలో సరైన గైడ్‌లెన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. దీంతో నాలుగు నెలలుగా వేతనాలు అందలేదన్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపల్, విద్యా శాఖ అధికారులకు ఆయాల సమస్యలు పట్టట్లేదన్నారు. మున్సిపల్ శాఖ అధికారులు తమ బాధ్యత లేదన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. వారు మార్చి వరకు జీతాలిచ్చి చేతులు దులుపుకున్నరన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు, కలెక్టర్ ఈ సమస్యపై స్పందించాలన్నారు. వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో స్కూల్ స్వీపర్స్ యూనియన్ నాయకులు వై.ఝాన్సీ, తాయారు, సత్యవతి, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

కార్టూన్'నిజం'



ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం కార్యాలయాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణలు నిర్వహించారు. **రాజమహేంద్రవరంలో** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని యుటిఎఫ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో అన్ని జిల్లా కేంద్రాల్లో జరుప తలపెట్టిన 12 గంటల సామూహిక నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, జిఒ 117ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ జిఒ 117 వల్ల రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగిపోయాయన్నారు. తరగతుల విలీనం, హేతుబద్దీకరణతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తిరోగమనలో పయనిస్తుందని కనుక ప్రభుత్వం దీన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇవిఎస్ఆర్.ప్రసాద్, శ్రీమణి, ఐ.రాజేశ్వరి, సుధారాణి, రమేష్‌బాబు, రవిబాబు, ప్రకాశరావు, నరేష్ పాల్గొన్నారు. **గోకవరం** ఎంపిపి మెయిన్ పాఠశాలలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఎంతో మంది సీనియర్ కార్యకర్తలు త్యాగాలు ఫలితంగా సంఘం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఎల్‌విఎన్.కాశీ, ఎస్.కుమార్, కె.నాగభూషణం, కె.శ్రీనివాస్, త్రిమూర్తులు, అప్పారావు, భాషా పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.వెంకటరత్నం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే అంశాలతో యుటిఎఫ్ ఏర్పడిందన్నారు. ఉద్యోగుల సమస్యలపై పోరాడటమే కాకుండా సామాజిక కార్యక్రమాల్లోనూ ఉయుటిఎఫ్ ముందుంటుందన్నారు. కరోనా సమయంలో రూ.10 కోట్లతో సేవలందించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.లక్ష్మీనారాయణ, ఎస్.తాతారెడ్డి, ఎం.వెంకటలక్ష్మి, కె.మాణక్యాలరావు, అజూబా, పద్మజారాణి, ఎస్‌కె.మీరాసాహెబ్, హెచ్‌ఎం ఎస్.ల్‌వి.ప్రసాద్, విఎల్.లక్ష్మీఅనసూయి, జి.అనంత లక్ష్మి, సీనియర్ కార్యకర్త కె.మాధవి, తదితరులుపాల్గొన్నారు. **పెరవలి** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నెం-2లో యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ కార్యకర్త సిహెచ్.ఆదినారాయణ ఆవిష్కరించారు అనంతరం జిల్లా కార్యదర్శి వి.వెంకటరమణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు డివిఆర్ఎస్ తారా కృష్ణ రాష్ట్ర కౌన్సిలర్ పివి.రాముడు, ట్రెజరర్ కె. మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చాగల్లు లోని** అశోక్‌నగర్ ఎంపిపి పాఠశాలలో యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడారు. పోరాటాలు, విజయాలను వివరించారు. తొలుత యుటిఎఫ్ పతకాన్ని ఆవిస్కరించారు. ఈ కార్యక్రమంలో బి.రవికుమార్, పిల్లి శ్రీనివాసమూర్తి, జె.రాజశేఖర్, టి.నారాయణరావు, ఎస్‌కె.కరీం, జి.శ్రీహరి, పి.రవివర్మ, పివి.నాగేశ్వరావు, ఎంజిఎం.షరీఫ్, వై.నాగరాజు, ఎస్.రాజేశ్వరావు తదితరులు పాల్గొన్నారు,

రాజమహేంద్రవరం యుటిఎఫ్ హోం వద్ద ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు, సభ్యులు

చిన్నారికి ఆర్థిక సాయం

కడియం : కడియం గ్రామానికి చెందిన వికలాంగురాలైన ఒక చిన్నారి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, జీవన్మరణ సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ చిన్నారి కుటుంబసభ్యులకు 1993-94 కడియం హై స్కూల్‌లో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు రూ.16వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సాకా సురేష్, గ్రంధి నాగు, గుడాల త్రిమూర్తులు, గల్లా చిరంజీవి, కందుకూరి తులసీరామ్, ఉండమట్ల ప్రసాదు, పొన్నగంటి శంకర్, ఆతుకూరు శేషగిరి, చింతా రాజబాబు తదితరులు పాల్గొన్నారు

మోడ్రన్ స్టీల్స్ షాపు ప్రారంభం

నల్లజర్ల : మండలంలోని దూబచర్లలో టిడిపి నాయకుడు, బోడిగడ్ల మోహన్‌కు చెందిన మోడ్రన్ స్టీల్స్ షాపును జడ్‌పి మాజీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఓడిపోతామనే భయంతోనే తమ అధినాయకుడు చంద్రబాబుపై వైసిపి అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి విషయంలో కొంతమేర అసంతృప్తులు ఉన్నాయని, కష్టించి పనిచేసే వ్యక్తిని ప్రజలు గుర్తించాలన్నారు. ఆ మేరకు అధిష్టానం సీటు కేటాయిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కూచిపూడి ఉదయభాస్కరరావు, ఈడే శ్రీనివాసరావు, బోడిగడ్ల గంగాధర్‌రావు, దవులూరి శ్రీరాములు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

ప్రజాశక్తి - యంత్రాంగం

నులి పురుగుల నివారణా దినోత్సవంలో భాగంగా గురువారం ఆల్బెండాజోల్ మాత్రలను విద్యార్థులు, చిన్నారులకు గురువారం పంపిణీ చేశారు. రాజమహేంద్రవరంలోని ఆనంద్‌నగర్ మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ యుక్త వయస్సు నుంచి రక్త హీనత బారిన పడకుండా ఉండాలంటే తప్పని సరిగా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలన్నారు. 1 నుంచి 19 ఏళ్ల లోపు వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా గుర్తించిన 1750 సంస్థల్లో నులి పురుగు నివారణ టాబ్లెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.వెంకటేశ్వరావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ ద్వారా జిల్లా వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ, ప్రవేటు పాఠశాల, కళాశాల విద్యార్థులకు, ఇతర సంస్థలకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశామన్నారు. ఆర్‌బిఎస్‌కె ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ నులుపురుగుల వల్ల రక్త హీనత సంభవిస్తుందన్నారు. పిల్లల పెరుగుదలపై తీవ్ర ప్రభావం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, డిఎల్ఎటిఒ డాక్టర్ వసుంధర, జిల్లా కో-ఆర్డినేటర్, డిఎస్ఒ డాక్టర్ టి.రాజీవ్, జిల్లా కో-ఆర్డినేటర్ డి.సుబ్బారావు, డిప్యూటీ డిఎంహెచ్ఒ ఎస్.సుధాకర్, డిఇఒ ఎస్.అబ్రహాం, ఎంహెచ్ఒ డా. వినూత్, డిఐ దిలీప్‌కుమార్, డిఇఎంఒ సత్యకుమార్ పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** ఎంపిపి స్కూల్-1లో పిహెచ్‌సి వైద్యాధికారి ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో నులి పురుగు నివారణా మాత్రలు మింగించారు. తాడిపర్రు జడ్‌పిహెచ్‌ఎస్‌లో ఎంఇఒ సక్సేనా రాజు ఆధ్వర్యంలో నులి పురుగుల నివారణా మాత్రలను అందించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.సుబ్రహ్మణ్యం, హెల్త్ సూపర్‌వైజర్ జి.వెంకటరాజు, ఎంఎల్‌హెచ్‌పి బి.ప్రశాంతి, ఎఎన్ఎం వి.శివపార్వతి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **నిడదవోలు**1, 28 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆల్బెండాజోల్ మాత్రలను మింగించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపిరెడ్డి శ్రీనివాస్, ఆకుల ముకుందరావు, హెల్త్ సెక్రటరీ డి.శాంతిప్రియ, ఆశ వర్కర్ వి.కనకదుర్గ పాల్గొన్నారు. నిడదవోలు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మేరీ సుజాత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వెంకటరమణ, అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **తాళ్లపూడి** మండలం వేగేశ్వరంలో సర్పంచ్ కొమ్మిరెడ్డి పరువురాముడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఆల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శాఖ సిబ్బంది గీతాంజలి, శిరీష, ఎఎన్ఎం సుమశ్రీ, సుజాత, ఆశాలు పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలంలోని పలు పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. గౌరీపట్నం జడ్‌పి పాఠశాలలో వైద్యాధికారి టి.సూర్యకళ ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. డాక్టర్ వై.సుజ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీకష్ణుడు ఆశ, అంగన్‌వాడీలు హెచ్‌ఎం పాల్గొన్నారు. వాడ్మాస్టర్ పని శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థితో ఆల్బెండజోల్ మాత్రను మింగిస్తున్న కలెక్టర్ మాధవీలత

వితంతువుకు మానవతా ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాళపూడి

అనారోగ్యకరమైన కుమారుడు, తల్లి పక్షవాతంతో బాధపడుతన్న మండలంలోని తాడిపూడికి చెందిన వితంతువు జుత్తుక చిలకమ్మకు మండల మానవతా శాఖ గురువారం రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో మానవతా శాఖ అధ్యక్షులు సాయన సుబ్బారావు, కోశాధికారి టి.చినదోశయ్య, కోశాధికారి ఎ.హనుమంతరావు, పూర్వపు అధ్యక్షులు టిఎన్‌బి.గుప్త, ఎం.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రీ గార్డెన్‌పై అవగాహన

ప్రజాశక్తి-గోకవరం

జిల్లా ప్రకృతి వ్యవసాయం రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెదురుపాకలో మహిళలకు న్యూట్రీ గార్డెన్‌పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్‌ఎఫ్ ఎన్ఎన్ఎఫ్.మౌనిక పాల్గొని మాట్లాడారు. న్యూట్రీ గార్డెన్, సమతుల్య ఆహారంపై అవగాహన కల్పించారు. 30 మంది మహిళలకు రిలయన్స్ ఫౌండేషన్ సమకూర్చిన 11 రకాలు విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ మేనేజర్ నాగేశ్వరరావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కె.వెంకటలక్ష్మి, కె.శేషుకుమారి ఆదర్శ రైతు కోరుపల్లి అప్పలస్వామి, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది యు.రమేష్‌బాబు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కడియం

కడియంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరైన పలు పనులకు వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాలబాబు గురువారం శంకుస్థాపన చేశారు. స్థానికులు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకుని, త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. సచివాలయం-4 పరిధిలో స్థానికులతో పనులు ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భాస్కర్‌రామ్‌నగర్‌లో పంచాయతీ రాజ్ ద్వారా సిసి రోడ్ల నిర్మాణం నిమిత్తం రూ.10లక్షలు మంజూరు చేశారన్నారు. కడియం నుంచి వీరవరం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి నుంచి భాస్కర్‌రామ్‌నగర్‌కు వెళ్లే అప్రోచ్ రోడ్ నిమిత్తం రూ.7.20 లక్షలు, ఎలిమెంటరీ స్కూల్ వద్ద సిసి రోడ్డు నిమిత్తం రూ.2.80 లక్షలు మంజూరు చేశామన్నారు. భాస్కర్‌రామ్ నగర్‌లో డ్రెయినేజీల నిమిత్తం రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు. త్వరలోనే ఈ పనులను పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి శేషగిరి, ఆర్ఎస్ఎన్.మూర్తి, బండారు శ్రీనివాస్, పసల నాయుడు, శ్రీను, దాసరి నాగేంద్ర, శాకా పట్టాభి, లావేటి రమేష్, దొడ్డా బుజ్జి, గుత్తుల వాసు, పూడి బ్రహ్మం, సర్కార్ బాషా, కడియం గణేష్, పెంకే రామకృష్ణ, పున్నమి రాజువీర్రాజు, పాల్గొన్నారు.

మహిళా వ్యాపారులకు సబ్సిడీ రుణాలు

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని ఉసులుమర్రులో పచ్చళ్లు, పూతరేకులు, విస్తరాకులు తయారు చేసే మహిళలకు వ్యాపారాలు అభివృద్ధి చేసేందుకు డ్వాక్రా గ్రూపుల ద్వారా, రాష్ట్ర కేంద్ర పథకాల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు అందిస్తామని ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్, డిఆర్‌డిఎ శాఖలో గురువారం సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డ్వాక్రా రుణ మాఫీ అమలు చేస్తుందన్నారు. అమ్మఒడి, విద్యా-వసతి దీవెన, చేదోడు, సున్నా వడ్డీ, పేదలందరికీ ఇంటి స్థలాలు వంటి పథకాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, మండల సచివాలయ కన్వీనర్ రామడుగు సూర్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు జె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

చాగల్లు : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్ పిలుపునిచ్చారు. చాగల్లులో పార్టీ మండల అధ్యక్షులు మట్టా సుబ్బారావు అధ్యక్షతన మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వమించారు. ఈ కార్యక్రమానికి లూథర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి వరకూ తీసుకెళ్లాలన్నారు. ఈ మేరకు మండలంలో పాదయాత్ర నిర్వహించేందుకు నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కొవ్వూరు నియోజవర్గ కన్వీనర్ అరిగెల అరుణకుమారి మాజీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ రఫీ ఉల్లాబేగ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వీరవరంలో 1000 కేజీల పిడిఎస్ బియ్యంను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆలమూరు మండలం నర్సిపూడి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కమ్ ఓనర్ నల్ల అర్జున్ వీరవరం చుట్టుపక్కల గ్రామాల కార్డుదారుల నుంచి రూ.18లకు కొనుగోలు చేసి తిరిగి అదే బియ్యాన్ని రూ.23కు ఇటుకబట్టీ కార్మికులకు విక్రయిస్తున్నారు. రూ.1,40,000 విలువైన బియ్యం, ఒక ఆటో, ఎలెక్ట్రానిక్ వేయింగ్ మెషిన్‌లను సీజ్ చేసి 6-ఎ కింద కేసు నమోదు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, కానిస్టేబుల్స్ వీరబాబు, లోవకుమార్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చిన్నారులు

ప్రజాశక్తి-గోకవరం

అచ్యుతాపురంలో అదృశ్యమైన ఇద్దరు పిల్లలను పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. అదృశ్యమైన కొన్ని గంటల్లోనే చిన్నారులను పోలీసులు గుర్తించారు. మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో మైలపల్లి నాగేంద్ర కుమార్తెలు మైలపల్లి భవిత, సుస్మిత గురువారం ఉదయం గ్రామంలోని ఎంపిపి స్కూల్‌కు వెళ్లారు. పిల్లలు పాఠశాలకు రాలేదని టీచర్ నాగేంద్రకు ఫోన్ చేశారు. ఆయన వెంటనే గ్రామంలో వెతికారు. ఎంతకీ ఆచూకీ తెలియకపోవడంతో గోకవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ శివనాగబాబు గాలింపు చేపట్టారు. చిన్నారులు ఇద్దరూ వారి బాబాయ్ కొత్తగా నిర్మించుకుంచుకుంటున్న ఇంటిలోని వంటగదిలో కబోర్డ్ కింద 3 గంటలు పాటు దాక్కుని ఉన్నారని. పిల్లలు క్షేమంగా ఉండడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.

వివాహిత అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-ఆలమూరు

వివాహిత అదృశ్యంపై భర్త ఫిర్యాదు మేరకు గురువారం పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని మడికికి చెందిన కోరుకొండ అప్పలనరసమ్మ ఈనెల ఐదు నుండి అదృశ్యమైనట్లు ఆమె భర్త నూకరాజు ఫిర్యాదు చేసారు. నరసమ్మ ఆచూకీ తెలిసిన వారు సిఐ రావులపాలెం (9440796527), యస్ఐ (9440904849) నెంబర్లకు సమాచారం తెలపాలన్నారు.

ప్రేమ జంట పరిస్థితి విషమం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ బీచ్ రోడ్లో విషం తాగిఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ప్రేమ జంట ముర్వల అరుణ్, శ్రీదేవి పరిస్థితి విషమంగా ఉన్నట్లు కాకినాడ ప్రభుత్వాసుపత్రి వైద్యులు తెలిపారు. వీరిద్దరూ ప్రత్తిపాడు మండలం పోతులూరి గ్రామానికి చెందిన వారని తిమ్మాపురం పోలీసులు గుర్తించారు. అత్యవసర చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్రీదేవికి వివాహమైందని, కొంత కాలంగా వీరు సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాకినాడ అవుట్ పోస్ట్ పోలీసులు, తిమ్మాపురం పోలీసులు విచారణ చేపడుతున్నారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పుణ్యమంతుల గోవిందరాజు (65) గురువారం విద్యుదాఘాతంతో మరణించినట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్ కుమార్ తెలిపారు. తన ఇంటి వెనుక ఉన్న బాత్రూంకి వెళుతుండగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

ఇద్దరి మధ్య ఘర్షణపై కేసు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రామవరంలో ఇద్దరి మధ్య ఘర్షణ జరగడంతో గురువారం రాత్రి జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. గ్రామానికి చెందిన ముత్యాలమ్మ తల్లి జాతరకు వస్తుండగా మందపాక వెంకటేశ్వరరావు, మందపాక బ్రహ్మాజీ మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఒకరినొకరు కర్ర, రాళ్లతో కొట్టుకొనగా గాయాలయ్యాయి. వారిరని జగ్గంపేట ప్రభుత్వాసుపత్రిలో చేరారు. వీరి ఫిర్యాదుల మీద జగ్గంపేట హెడ్ కానిస్టేబుల్ పి.రామకృష్ణ ఇద్దరిపైనా కేసు నమోదు చేశారు.

రైలు కిందపడి వైద్య విద్యార్థిని మృతి

ప్రజాశక్తి-కాకినాడ క్రైం

విజయవాడకు చెందిన వైద్య విద్యార్థినిసిద్ధ బత్తుల సత్య తనుషా కాకినాడలో శేషాద్రి ట్రైన్ కింద పడి మృతి చెందింది. గుంటూరు ఎన్నారై మెడికల్ కళాశాల ఆఖరి సంవత్సరం చదువుతున్న తనుషా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో వైద్య సదస్సుకు హాజరు అయ్యేందుకు విజయవాడ నుంచి కాకినాడ శేషాద్రిలో బయలుదేరింది. కాకినాడ చేరుకున్న ఆమె రైలు దిగుతున్న సమయంలో పొరపాటున కాలు ప్లాట్ ఫామ్‌కు రైలు మధ్య పడిపోయింది. ఆ సమయంలో ట్రైన్ కొద్దిగా ముందుకు జరగడంతో ఊపిరాడిక అనూష మృతి చెందింది. కేసును కాకినాడ ఆర్పిఎఫ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి-పెదపూడి

గండ్రేడులో బైకులపై ఇష్టానుసారంగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ పి.వాసు తెలిపారు. గత నెల 27వ తేది రాత్రి ఆలీఖాన్, వీరబాబు బైకులపై ఇష్టానుసారంగా తిరుగుతు స్థానికులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇదేమిటని అడిగినందుకుగాను కుక్కల నాగేశ్వరరావు, రెడ్డి కిషోర్‌లపై దాడి చేసి గాయపరిచారు. బాధితుల ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-జగ్గంపేట

రామవరం గ్రామానికి చెందిన ఒక యువతి అదృశ్యమైనట్టు జగ్గంపేట పోలీస్ స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసినట్టు ఎస్ఐ విద్యాసాగర్ తెలిపారు. రామవరం గ్రామానికి చెందిన కంటిపల్లి రమణ కుమార్తె స్వీటీ బుధవారం ఇంట్లో నుంచి వెళ్లిపోయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

సిఆర్‌జెడ్ సవరణ ఆక్వాకు దోహదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కోస్టల్ రెగ్యులేటరీ జోన్ (సిఆర్జెడ్) నిబంధనలను సవరించడం వల్ల ఆక్వా రంగానికి మేలు కలుగుందని ఆలిండియా ష్రింప్ హేచరీస్ అసోసియేషన్ కాకినాడ చాప్టర్ అధ్యక్షుడు సత్తి వీర్రెడ్డి అన్నారు. గురువారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. 2005 సిఆర్జెడ్ నిబంధన ప్రకారం 250 మీటర్ల దూరంలో ఆక్వా పరిశ్రమ ఉండకూడదనే ఆ నిబంధనలో ఉండేదని దాన్ని ఇప్పుడు తీసేసారని, ఈ జోన్‌లో రొయ్యల సీడ్‌తోపాటు చేపలు, పీతలు వంటి మత్స్య ఉత్పత్తులకు కూడా చెరువుల తవ్వుకుని సాగు చేసుకోవచ్చనే నిబంధనను తీసుకొచ్చారన్నారు. ఈ విధంగా సుమారు మత్స్య ఉత్పత్తులకు మేలు చేసే 27 నిబంధనలను సవరించి మేలు చేశారన్నారు. ఈ మార్పునకు కృషి చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన మంత్రిత్వ శాఖలకు, అధికారులకు వీర్రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ కార్యదర్శి ఎస్ హరినారాయణ మాట్లాడారు. ఈ సమావేశంలో ఇసి సభ్యులు ఎస్.పెదబాబు, పివిబి.కుమార్, ఎం.పురుషోత్తం పాల్గొన్నారు.

బాబుపై హత్యాయత్నం కేసు హాస్యాస్పదం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుపై హత్యాయత్నం కేసులు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి, సిఎం వైఎస్.జగన్ బారి నుంచి రాష్ట్రాన్ని ఎలాగైనా కాపాడాలని ప్రజలను చైతన్య పరిచేందుకు చంద్రబాబు యాత్రలు చేస్తున్నారన్నారు. ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా పుంగనూరు వెళుతున్న చంద్రబాబుపై దాడికి దిగడమే కాక తిరిగి కేసులు పెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. సిఎం జగన్ జాతీయ ప్రాజెక్టుగా పోలవరంను కూడా నిర్వీర్యం చేశారన్నారు.

క్లాప్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య సేవలు

ప్రజాశక్తి- పెద్దాపురం

జి.రాగంపేటలో గురువారం క్లాప్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎల్ జ్ఞానానందం వారి సమాధాన ప్రార్థనా మందిరంలో జరిగిన ఈ వైద్య శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ బుంగా శేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో సుమారు 80 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారన్నారు.12 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేయగా 9 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో కె.రాజారావు, డాక్టర్ వైఆర్.మన్న, డాక్టర్ బిఎస్‌పి.రావు, శ్యాంసుందర్, బి.మోషే, సంజీవరాజు కిరణ్, జేమ్స్, విమోచన రాజు తదితరులు పాల్గొన్నారు.

నవోదయలో ప్రవేశానికి గడువు పెంపు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక నవోదయ విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరంలో 6వ తరగతి ప్రవేశానికి గడువును ఈ నెల 17వ తేదీ వరకు పొడిగించినట్లు విద్యాలయ ప్రిన్సిపల్ కె.రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నవోదయ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు.

టిడిపి సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

టిడిపి అధికారంలోకి రాగానే చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ద్వారా సంక్షేమానికి పెద్ద పీట వేస్తారని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ అన్నారు. కొత్తపల్లి మండలం పొన్నాడ పంచాయితీ కోనపాపపేటలో మహాశక్తి, మన ఇంటికి మన వర్మ ఆశీర్వదించండి కార్యక్రమంలో వర్మ పాల్గొన్నారు. అనంతరం టిడిపిలో చేరిన 150 మందిని వర్మ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అనిశెట్టి సత్యానంద రెడ్డి, కొర్ని రమణ, సురాడ శ్రీను, బెనుగు సుబ్బారావు, బెనుగు తాతారావు, మారయ్య, కోరలయ్య, మాత మాధవి, ఎర్నిపల్లి సుజాత, బెనుగు శివాజీ, కొర్ని, శ్రీను, శీలం రాజమణి, మారడ సత్యనారాయణ పాల్గొన్నారు.

55,626 గృహాల్లో ఇంటింటా సర్వే పూర్తి

ప్రజాశక్తి - పెద్దాపురం

నియోజకవర్గ పరిధిలో ఉన్న ఓటర్ల జాబితాపై గత నెల 21న ప్రారంభించిన ఇంటింటి సర్వేలో ఇప్పటివరకు 55,626 ఇళ్ల సర్వే పూర్తయిందని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్‌డిఒ జె.సీతారామారావు అన్నారు. గురువారం ఇంటింటి సర్వేపై నియోజకవర్గ పరిధిలోని బిఎల్ఒలు, సూపర్‌వైజర్స్‌తో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 21వ తేదీ లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలన్నారు.

ఐలు 12వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ, పిఠాపురం

గుంటూరులో ఈనెల 12న జరగనున్న ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ 12వ మహాసభలను జయప్రదం చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. కాకినాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.నాగజ్యోతి, జిల్లా ట్రెజరర్ బహుదూర్ షా వెంకటరెడ్డి టి.రమాదేవి, కె.శైలజ, శ్రీలక్ష్మి, బిందుశ్రీ పాల్గొన్నారు. **పిఠాపురంలో** ఐలు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్. భాస్కరాచార్యులు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌వి.రమణారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం.రాజారావు ఐలు పిఠాపురం యూనిట్ కార్యదర్శి కొంగు నూకరాజు, ఉపాధ్యక్షులు జిపివి సత్యనారాయణ, బి.ప్రేమ సునందరావు, శాస్త్రి, అప్పారావు కండ వెంకటరమణ బ్రహ్మాజీరావు, ఎం.సత్యవతి, వి.రమణమూర్తి పాల్గొన్నారు.

హుండీల ఆదాయం లెక్కిస్తున్న సిబ్బంది

సత్యదేవునికి రూ.2.28 కోట్ల ఆదాయం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామికి హుండీల ద్వారా రూ.2.28 కోట్ల ఆదాయం లభించింది. గురువారం కొండపైన దేవస్థానం ఇఒ. ఎస్.ఆజాద్ సమక్షంలో అధికారులు 50 రోజుల్లో వచ్చిన వివిధ హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో నగదు తో పాటుగా 181 గ్రాముల బంగారం 1.29 కేజీల వెండి వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించినట్లు అకౌంట్స్ విభాగం పర్యవేక్షణాధికారి నాయుడు వెల్లడించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఎసి రమేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి నాయకులు ర్యాలీ

వైసిపి ప్రజాస్వామ్యానికి చేటు

ప్రజాశక్తి కాకినాడ రూరల్

సుపరిపాలనతో ప్రజల మనసు గెలవాలి గానీ ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే పాలన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. గురువారం కాకినాడ రూరల్ నియోకవర్గం, కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీలో వస్తున్నా మీ గ్రామానికి మీ అనంతలక్ష్మి, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళుతూ ప్రజల యోగ క్షేమాలతో పాటు ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మట్ట ప్రకాష్ గౌడ్, సర్దే నాగ హరినాథ్, చీపురుపల్లి జయేంద్ర బాబు, కాళ్ళ శ్రీను, పండూరి జయకృష్ణ, మట్టా రాము, ఎలాగా లోవరాజు పాల్గొన్నారు.

సింగరంపాలెంలో పొలంబడి

ప్రజాశక్తి-గండేపల్లి

సింగరంపాలెంలో గురువారం డాక్టర్ వైయస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన రైతులకు ఆహారం గొలుసు మరియు పర్యావరణంలో ఒక జీవి మీద ఇంకొక జీవి ఆహారం కోసం ఆధారపడే చక్రాన్ని వివరించారు. పురుగుమందులు, కలుపు మందు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు లేనియెడల సంభవించే దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సింగరంపాలెం సర్పంచ్ గణపతిరాజు, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు పాల్గొన్నారు.


ఎన్నికైన వారిని సత్కరిస్తున్న విఆర్ఒలు

ఎపిఆర్ఎస్ఎ జిల్లా ప్రెసిడెంట్‌గా పితాని

ప్రజాశక్తి-పిఠాపురం

ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోషియేషన్ (ఎపిఆర్ఎస్ఎ) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రెసిడెంట్‌గా ఐదోసారి పిఠాపురం తహశీల్దార్ పి.త్రినాధరావు ఎన్నికయ్యారు. జిల్లా సహాయ కారదర్శిగా మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి,వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా డిప్యూటీ తహశీల్దార్ ఎన్.సత్యనారాయణ ఎన్నికయ్యారు. వీరిని గురువారం తహశీల్దార్ కార్యాలయంలో పలువురు విఆర్ఒలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసోషియేషన్ అభివృద్ధికి, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

యానాం వార్తలు

మంత్రి లక్ష్మీనారాయణతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ అశోక్

మత్స్యకారులకు నష్టపరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని మత్స్యకారులకు ఒఎన్‌జిసి సంస్థ ద్వారా అందించే రెండో విడత వేట నష్టపరిహారం తక్షణమే మత్స్యకారుల బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ముఖ్యమంత్రి రంగస్వామి, మత్స్యశాఖ మంత్రి కె.లక్ష్మీనారాయణలను స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులకు అందాల్సిన వేట నష్టపరిహారం అందించడంలో జాప్యం జరుగుతున్నట్లు సంస్థ ప్రతినిధుల ద్వారా తమ దష్టికి వచ్చినట్లు తెలిపారు. మత్స్యకారులు ఖాతాలోనే జమ చేయాలని, తప్పు దోవ పట్టించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. పరిహారంలో ఒక్క రూపాయి కూడా మధ్యవర్తులకు గాని దళారులు చేతుల్లోకి వెళ్లకూడదన్నారు. కొంతమంది మత్స్యకారులు ఇతర పనులు చేసుకుంటున్నారని వారి పేర్లు జాబితా నుంచి తొలగించారనివాటిని కూడా పరిగణలోకి తీసుకుని వేట నష్టపరిహారం అందరికీ అందేలా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

బస్ షెల్టర్ కూల్చివేతపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

యానాం 216 జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్డుకు ప్రధాన రహదారికి మధ్య గల డివైడర్ పై నిర్మించిన బస్ షెల్టర్‌ను కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత రైట్స్ ప్రొటెక్షన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామికి గురువారం ఫిర్యాదు చేశారు. వారం రోజుల క్రితం రాత్రి సమయంలో కూల్చేసారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, తిరిగి యథాస్థానంలో బస్ షెల్టర్‌ను నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెల్లం శ్రీనివాసరావు, నిమ్మకాయల శ్రీనివాసరావు, సబ్బతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిపాలన అధికారి ఆర్ మునిస్వామి చిన్నారులకు నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నులిపురుగుల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డిడి టి రవిశంకర్, ఎడి పలాస్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధరలకు భోళా శంకర్ టికెట్లు

ప్రజాశక్తి - యానాం

ప్రముఖ నటుడు చిరంజీవి నటించిన భోళా శంకర్ సినిమా టికెట్లు బుకింగ్‌లో అమ్మకుండా బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు అమ్మడంపై ఆదిమూలం శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ అరుల్ ప్రకాశంకు గురువారం ఫిర్యాదు చేశారు. యానాం శ్రీ పద్మ పిక్చర్ ప్యాలెస్‌లో శుక్రవారం విడుదల కాబోతున్న ఈ సినిమాకు నేల టికెట్‌కు రూ.500, బాల్కనీకి రూ.600 చొప్పున వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. థియేటర్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని కోరారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. అన్నాయిపేట గ్రామపంచాయతీలో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ద్రాక్షారామ రామచంద్రపురం రోడ్డును ఆధునికీకరించాలని మంత్రిని కోరారు. ఆయన వెంట ఎంపిపి అంబటి భవాని, జెడ్‌పిటిసి సభ్యుడు వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ దొరబాబు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి : అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన తొత్తరమూడి-1 గ్రామ సచివాలయ భవనాన్ని పి గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు గురువారం రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి కోరారు. గ్రామ సర్పంచ్ జయ సావిత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు సొసైటీ చైర్మన్ ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

గడప..గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వేణు

సంపూర్ణ పోషణ కిట్ల పంపిణీ

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉండాలంటే గర్భిణులు సమతుల ఆహారం తీసుకోవాలని సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం గొల్లవిల్లిలోని 4 అంగన్ వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు వైఎస్ఆర్ పోషకాహార కిట్లను సర్పంచ్ శ్రీదుర్గ అందజేశారు. గర్భిణులకు రూ.850 విలువచేసే పది రకాల పోషకాలను ప్రభుత్వం అందిస్తుందని సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు జొన్నాడ చిన్ని, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.రమాదేవి, పంచాయతీ కార్యదర్శి పరమట సాయిబాబు, ఏఎన్ఎం రాధ, చైతన్య, మహిళా పోలీస్ దివ్య, అంగన్ వాడీ టీచర్లు ఎన్.ధనలక్ష్మి, ఎల్.సిరి లక్ష్మి, ఎల్.అన్నపూర్ణ, ఐ.భారతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పోషణ కిట్ల అందజేస్తున్న సర్పంచ్

ఎన్నికలకు 72 మందితో టిడిపి కమిటీ

ప్రజాశక్తి-జగ్గంపేట

72 మందితో సమన్వయ కమిటీని సిద్ధం చేసి అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైనట్లు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని కులాలూ, వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ కమిటీని నియమించినట్లు చెప్పారు. 2024 ఎన్నికల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని నెహ్రూ వారికి సూచించారు 9 నెలల పాటు కష్టపడి పనిచేసి తెలుగుదేశం పార్టీకి సేవలందించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ప్రతి ఒక్కరి మీద ఉందని ఆయన అన్నారు. ప్రతిరోజు పార్టీకి కొంత సమయం కేటాయించాలని ఇప్పటికే నియోజకవర్గంలో మహిళా శక్తి ద్వారా మహిళలు ప్రతి గ్రామంలోనూ సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేసుకుంటూ ముందుకు వెళ తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్‌విఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగరౌతు రామకృష్ణ, జంపన సీతారామచంద్ర వర్మ పాల్గొన్నారు.

జి.మామిడాడలో గడపగడపకూ..

ప్రజాశక్తి-పెదపూడి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. జి.మామిడాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎంఎల్ఎ ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కుల, మతాలు, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి శ్రీనివాస్, జెడ్‌పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, సర్పంచి లంక మున్ని వైస్ ఎంపిపి ద్వారంపూడి, పద్మా వెంకట రెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి. తాతారెడ్డి, కేతా సత్యశ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను గౌరవించాలి

ప్రజాశక్తి-మండపేట

ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాలని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక పోస్టల్ ఉద్యోగులు ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులను వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలసి జాతీయ జెండాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి, కెవి.నారాయణ రావు, కొండపల్లి సూర్యనారాయణ, ఎండి షరీఫ్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

మొక్కలే ప్రపంచానికి జీవనాధారమని అని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని యనమదల సర్పంచ్ పివివి.రమణ అన్నారు. యనమగుల పంచాయతీ పరిధిలో గల అంబిక పల్లి అగ్రహారంలో గురువారం కిట్స్ కళాశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం ఆయన ప్రారంభించారు. కళాశాల ఆవరణలోను గ్రామ సరిహద్దుల్లోనూ విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు రామకష్ణ, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

కొండేవరం సర్పంచ్ చెక్ పవర్ రద్దు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

యు.కొత్తపల్లి మండలం కొండేవరం పంచాయతీ సర్పంచ్ వేమగిరి చెల్లయమ్మ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు, జిల్లా పంచాయతీ అధికారి ఆర్.విక్టర్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. పంచాయితీకి సంబంధించిన నిధులు దుర్వినియోగమైనట్లు అధికారులు గుర్తించారు. ఇటీవల పంచాయతీ నిధులు దుర్వినియోగమైనట్టు గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో డిఎల్‌పిఒ పంచాయతీ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ చెక్ పవర్ రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

నేరాల కట్టడిపై ప్రజలకు అవగాహన

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రాజపూడిలో జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ రాత్రి సమయంలో ఆరుబయట లేదా మేడపైన నిద్రించేవారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వివాహాది శుభకార్యాలకు, వ్యక్తిగత పనులు నిమిత్తం ఇల్లు విడిచి కుటుంబ సమేతంగా వెళ్లేవారు ముందుగా జగ్గంపేట పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. గంజాయి, సారా అమ్మకాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజపూడి సర్పంచ్ భూసాల విష్ణు, ఎంపిటిసి నాని, దేవర రాజు, కర్నాటి బుల్లబ్బాయి, వీరబాబు, చందక బాబూరావు పాల్గొన్నారు.

ఇరుసుమండలో 'పొలంబడి'

ప్రజాశక్తి-అంబాజీపేట

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇరుసుమండలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఎడిఎ రామ్మోహన్ రావు మాట్లాడుతూ రైతులకు బృంద విన్యాసం జల దళం ద్వారా తెలిసిన సమాచారాన్ని ఇతరులకు తెలియపరిచి మార్పు తీసుకురావాలని అన్నారు. పొలంబడి ద్వారా పరిసరాల విశ్లేషణ ద్వారా పురుగు మందులు అవసరం మేరకే వాడాలని సూచించారు. పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ సిహెచ్‌డి.విజయకుమార్, ఎఇఒ దుర్గారావు, విఎఎలు, సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, **DATLA SRI SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (Old Name) S/o. (Late) Ananda Bhaskara Raju,** D.No. 1-10/1, Shanthamoola, Tallarevu, Patavala, Kakinada Disrict, A.P. State have changing my name form **DATLA SRI SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (Old Name) to DATLA SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU (New Name).** Hence Forth Iam being called as **DATLA SUBRAHMANYA VENKATA PERUMALLA RAJU** for all purpose.

డాక్యుమెంటు పడిపోయినది

కాకినాడ జిల్లా, పెదపూడి మండలం, గొల్లలమామిడాడ గ్రామ కాపురస్తులు సాదే జార్జిబాబు గారి ఇంటి తాలూకు లింకు **డాక్యుమెంటు నెం. 23/1998** గల డాక్యుమెంటు ది. 20-07-2023వ తేదీన రామచంద్రపురం మెయిన్‌రోడ్డులో జిరాక్స్ తీయించుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున సదరు నా తాలూకు ఇంటి లింకు డాక్యుమెంటు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రసుకు తెలియజేయ కోరుచున్నాను.

అడ్రస్: **సాదే జార్జిబాబు**
గొల్లలమామిడాడ
సెల్: 8179725885

IN THE HON'BLE COURT OF THE VII ADDL. DISTRICT JUDGE AT: VISAKHAPATNAM
O.S.259/2022

Between:
M/s. Sanatana Kitchen LLP ...Plaintiff
And:
Ungarala Swamy ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Ungarala Swamy,
Kamath Arcade,
Srinagar, Main Road,
Mandapeta,
Konaseema District-533308.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you and the matter stands posted to **21-08-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **21-08-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
VIVEK GUPTA
BHANU SABITHA,
Advocates, Visakhapatnam,
Cell: 7337547589

మహారాజశ్రీ రామచంద్రాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం. 149/2020

బిట్వీన్:
ఎలుగుబంటి ఆదిలక్ష్మి ...**వాది**
మరియు
ఆకుల చిన పోలయ్య వగైరా ...**ప్రతివాదులు**

టు: 5వ ప్రతివాది: కేశనకుర్తి సత్యవతి, భర్త: నాగేశ్వరరావు, డో.నెం. 30-1-1/2, తోటవారి వీధి, రామచంద్రాపురం.

షెడ్యూల్డ్ దాఖలా ఆస్థి పంపకం నిమిత్తం వాది దాఖలు చేసిన పై నంబరు దావాలో 5వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీ హాజరు నిమిత్తం **ది.16-08-2023వ తేదీన వాయిదా అయిన ఉన్నది. మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల వాయిదా తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి తెలుపుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షం అందు తీర్మానించడం అగును.

చిన్నం సాయిబాబారెడ్డి
అడ్వకేట్, శాంతి నగర్, కాకినాడ.
కాకినాడ,
9-8-23. సెల్: 94401 78894

ముమ్మిడివరం నగర పంచాయితీ

ఆర్.ఓ.సి.నెం. 646/2021-ఇ1 **తేది.10-08-2023**

ఇ-ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

ముమ్మిడివరం నగర పంచాయితీ, ఇంజనీరింగు విభాగమునకు సంబంధించి 15వ ఆర్థిక సంఘం 2020-21 & 2021-22 సం॥రం నిధులతో 4 అభివృద్ధి పనులకు రూ.35.55 లక్షలు, జిజిఎంపి ప్రత్యేక నిధులతో 4 అభివృద్ధి పనులకు రూ.13.50 లక్షలు మరియు ఓఎన్‌జిసి నిధులతో ఒక పనికి రూ.2.84 వెరశి రూ.51.89 లక్షల అంచనాలతో 9 పనులకు 2వ పిలుపు & 4వ పిలుపుగా ఇప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడినవి.

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేది	: **10-08-2023** సాయంత్రం గం॥**05:00**ల నుండి
బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ఆఖరు తేది	: **21-08-2023** సాయంత్రం గం॥**04:00**ల వరకు
బిడ్ డాక్యుమెంట్ తీసుకొనుటకు ఆఖరు తేది	: **21-08-2023** సాయంత్రం గం॥**05:00**ల వరకు

మిగిలిన వివరముల కొరకు కార్యాలయ పని వేళలలో ఇంజనీరింగు విభాగము నందు సంప్రదించగలరు.

సం/- **కమిషనరు**
ముమ్మిడివరం నగర పంచాయితీ